క్లుప్తంగా

తుమ్మలను విమర్శించడం గర్హనీయం

నేలకొండపల్లి: మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు విమర్శించడం సరికాదని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ శాఖమూరి రమేశ్, మాజీ ఎంపీటీసీ వెన్నపూసల సీతారాములు అన్నారు. మండల కేంద్రంలో బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ పార్టీ మార్పు, పదవుల విషయమై ఎంపీ మాట్లాడడం గర్హనీయమన్నారు. నాలుగున్నరేళ్ల పాటు పదవి లేకపోయినా తుమ్మల కార్యకర్తలతోనే ఉన్నారని, ఇప్పుడు కార్యకర్తల అభీష్టం, జిల్లా అభివృద్ధి కోసం పార్టీ మారారని తెలిపారు. సమావేశంలో వేగినాటి లక్ష్మీనర్సయ్య, కడియాల శ్రీనివాసరావు, కడియాల నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ



నివాళులర్పిస్తున్న ఎంపీ నామా, ఎమ్మెల్సీ మధుసూదన్

తిరుమలాయపాలెం: మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందినవారి కుటుంబాలను ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్ బుధవారం పరామర్శించారు. పిండిప్రోలు, పాపాయిగూడెం, జూపెడ, తాళ్లచెరువు గ్రామాల్లో పర్యటించి మృతుల కుటుంబాలను కలిసి ఓదార్చారు. కార్యక్రమంలో రైతుబంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడిగా పృథ్వీ

నేలకొండపల్లి: నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్‌యూఐ) మండలాధ్యక్షుడిగా పగిళ్ల పృథ్వీని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకటనర్సింగ్‌రావు బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. మండలంలోని రాజేశ్వరపురం గ్రామానికి చెందిన పృథ్వీ ఈ సందర్భంగా మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు భట్టి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా నాయకులు సంతోష్, మార్తి కోటికి కృతజ్ఞతలు తెలిపారు.

పోరాటం ఉధృతం చేస్తాం

ఖమ్మంమయూరిసెంటర్: అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 30 నుంచి పోరాటాలను ఉధృతం చేస్తామని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు అన్నారు. కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని, సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మె బుధవారం 17వ రోజు కొనసాగింది. కార్యక్రమంలో గాదె లక్ష్మీనారాయణ, పి.మోహన్‌రావు, ఇటికాల రామకృష్ణ, నిర్మల, అరుణ, నాగమణి, సుధారాధ, కోటేశ్వరి, నాగమణి పాల్గొన్నారు.

గర్భిణులకు సీమంతాలు

రఘునాథపాలెం: మండలంలోని పువ్వాడ ఉదయ్‌నగర్ గ్రామంలో బుధవారం గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఐసీడీఎస్ సీడీపీఓ కవిత, సర్పంచ్ కాంపాటి లలిత, ఎంపీడీఓ రామకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నాగేశ్వరరావు, కాంపాటి రవి, విజయకుమారి, నాగమణి పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	మార్క్ ఆంటోని
వినోద	ది నన్
సాయిరాం - మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి	
ఆదిత్య	7/జీ బృందావనకాలనీ
శ్రీనివాస	జవాన్
సుందర్	సినిమా లేదు..

- ఖమ్మంవ్యవసాయం

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	18	బచ్చలికూర	5
వంకాయ	56		20
బెండకాయ	20	పాలకూర	4
పచ్చిమిర్చి	40		20
కాకర	28	చుక్కకూర	4
బోడ కాకర	100		20
బీర	36	తోటకూర	5
దొండ	26		10
పొట్లకాయ	30	గోంగూర	4
చిక్కుడు	50		20
గోరుచిక్కుడు	36	మెంతికూర	4
క్యాబేజీ	20		20
క్యాలీఫ్లవర్	46	కొత్తిమీర	1
ఆలుగడ్డ	26		30
చామగడ్డ	40	పుదీన	1
క్యారెట్	40		20
బీన్స్	56	-ఖమ్మం వ్యవసాయం	

గంగ దరికి గణేశ్



ఖమ్మంరూరల్: తీర్థాల వద్ద వినాయకుడిని నిమజ్జనం చేస్తున్న సిబ్బంది

తొమ్మిది రోజులపాటు అశేష జనవాహినితోటి విశేష పూజలందుకున్న లంబోదరుడు ఈ ఏడాదికి ఇక వీడ్కోలంటూ వెళ్లాడు. నవరాత్రులూ వివిధ రకాల నైవేద్యాలు స్వీకరించి, ఎన్నో సేవలందుకున్న మూషిక వాహనుడు గంగ దరికి చేరాడు. గణేశ్ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో చివరిరోజు కూడా ప్రత్యేక పూజలు చేసిన అనంతరం వినాయకుడిని నిమజ్జనం చేసేందుకు ఉపక్రమించారు. కోలాటాలు, ఆటలు, పాటలు, నృత్యాలు, డప్పుచప్పుళ్లు, వివిధ వేషధారణల నడుమ గణపతిని ఊరేగించారు. ఖమ్మం నగరంలో కాల్వొడ్డు ప్రాంతంలోని మున్నేరులో నిమజ్జనం చేయగా గ్రామాల్లో చెరువుల్లో నిమజ్జనం చేశారు. అయితే, ఈ తొమ్మిది రోజులపాటు మండపాల దగ్గర అన్నదానాలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. -సాక్షి నెట్‌వర్క్



సాయంసంధ్య వేళ మున్నేరులో గణనాథుడి నిమజ్జనం



ఖమ్మం నగరంలో శోభాయాత్ర సందర్భంగా నృత్యం చేస్తున్న మహిళలు



కాల్వొడ్డు వద్ద మున్నేరులో విగ్రహాల నిమజ్జనం ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న కలెక్టర్, సీపీ తదితరులు



గణపయ్యను నిమజ్జనానికి తీసుకొస్తున్న కేఎంసీ డిప్యూటీ కమిషనర్ మల్లీశ్వరి



దేవతామూర్తుల వేషధారణలో భక్తులు



శోభాయాత్రలో భారీ గణపతి



కాల్వొడ్డు మున్నేరు వాగు వద్ద బారులుతీరిన గణనాథుడి విగ్రహాలు



శోభాయాత్రలో భారీ గణపతి ముందు కోలాటం ఆడుతున్న మహిళలు



పల్లకీపై గణపతిని తీసుకెళ్తున్న దృశ్యం



నేలకొండపల్లి: నేలకొండపల్లిలో నిర్వహించిన శోభాయాత్రలో పాల్గొన్న మహిళలు, యువత



ఖమ్మంఅర్బన్: 8వ డివిజన్‌లో గణేశ్ మండపం వద్ద దీపాలు వెలిగిస్తున్న మహిళలు



కామేపల్లి: పింజరమడుగు ఊరేగింపులో పాల్గొన్న మహిళలు



కూసుమంచి: గంగాదేవి చెరువులో విగ్రహాలను నిమజ్జనం చేస్తున్న గజ ఈతగాళ్లు



ఖమ్మంక్రైం: పూజలో పాల్గొన్న సీపీ దంపతులు

నగరంలో అన్ని డివిజన్లలో అభివృద్ధి

- మరోమారు ఆదరిస్తే మరింతగా తీర్చిదిద్దుతాం..
- మంత్రి పువ్వాడ, ఎంపీలు నామ, రవిచంద్ర, ఎమ్మెల్సీ మధు



శంకుస్థాపన చేస్తున్న మంత్రి పువ్వాడ, పక్కన ఎంపీలు నామ, రవిచంద్ర తదితరులు

ఖమ్మంఅర్బన్: జిల్లా కేంద్రంలోని చైతన్యనగర్ ఎనిమిదేళ్ల కిందటితో పోలిస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని.. ప్రజాప్రతినిధుల పట్టుదల, ప్రజల సహకారంతోనే ఇది సాధ్యమైందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఎంపీలు నామ నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధుతో కలిసి కేఎంసీ పదో డివిజన్‌లో బుధవారం వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తొలుత కార్పొరేటర్ చావా మాధురి నారాయణరావు ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన ఆత్మీయసమ్మేళనంలో మంత్రి, ఎంపీలు మాట్లాడుతూ ఈ ఒక్క డివిజన్‌లోనే రూ.13 కోట్ల నిధులతో అభివృద్ధి జరిగిందని.. నగరమంతా ఇలాగే అభివృద్ధి సాధ్యమైందని తెలిపారు. గత పాలకులు నిధులు కేటాయించకున్నా, తెలంగాణ వచ్చాక రూ.వేల కోట్ల నిధులతో కేఎంసీ పరిధిలో అభివృద్ధి చేశామని, మరోమారు ప్రజలు ఆశీర్వదిస్తే ఖమ్మంను విశ్వనగరంలా తీర్చిదిద్దుతామని చెప్పారు. చైతన్యనగర్‌లో మురుగు సమస్య శాశ్వత పరిష్కారానికి మంత్రి కేటీఆర్ కేటాయించిన రూ.180 కోట్ల నిధులతో గోళ్లపాడు తరహా పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. కాగా, గ్యారంటీల పేరిట వస్తున్న వారిని నమ్మొద్దని, వారి కన్నీళ్లను నమ్మితే మోసపోవడం ఖాయమని తెలిపారు. కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా, మార్కెట్ చైర్మన్లు విజయ్‌కుమార్, దోరేపల్లి శ్వేత, జిల్లా రైతు సమితి కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని 57వ డివిజన్‌కు చెందిన పలు కుటుంబాలు కాంగ్రెస్ నుంచి మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సమక్షాన బీఆర్ఎస్‌లో చేరాయి. వీడీవోస్ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో వారికి మంత్రి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో షేక్ మీరా, వజీర్, హుస్సేన్, సైదా, బాజీ, మహ్మద్, ఇమామ్ తదితరులు ఉండగా, జెడ్పీ, సుడా చైర్మన్లు లింగాల కమల్‌రాజ్, విజయ్‌కుమార్, మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్ కమర్తపు మురళి, తాజుద్దీన్, తౌసిఫ్, సైదా హుస్సేన్, ఇమాం, అక్రమ్, వజీర్ తదితరులు పాల్గొన్నారు.

ఐసెట్ కౌన్సెలింగ్‌లో సీట్లు భర్తీ

ఖమ్మంఅర్బన్: 2023 - 24 విద్యా సంవత్సరానికి ప్రకటించిన ఐసెట్ కౌన్సెలింగ్‌లో బొమ్మ కాలేజీలో 107 సీట్లు భర్తీ అయ్యాయని, జిల్లాలోనే అత్యధిక సీట్లు భర్తీ అయిన కళాశాలగా నిలిచిందని బొమ్మ విద్యా సంస్థల చైర్మన్ బొమ్మా రాజేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాలుగేళ్లుగా ఇలాగే సీట్లు భర్తీ అవుతున్నాయని, కళాశాలలో ఎంబీఏ చదివేందుకు ఆసక్తి చూపిస్తున్నారని వివరించారు.

ఆశా వర్కర్ల సమ్మెకు ప్రభుత్వమే కారణం



దీక్షకు సంఘీభావం తెలుపుతున్న నాయకులు



ఖమ్మంరూరల్: ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఖమ్మంమయూరిసెంటర్: ఆశావర్కర్ల సమ్మెకు రాష్ట్ర ప్రభుత్వమే కారణమని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. ఆర్అండ్‌బీ అతిథి గృహం వద్ద ఆశా వర్కర్లు చేపట్టిన నిరవధిక దీక్షకు సంఘీభావం తెలిపిన ఆయన మాట్లాడారు. ఎవరూ అడగకుండానే ఎమ్మెల్యేలకు, ఎంపీలకు ప్రభుత్వాలు జీతాలు పెంచుతున్నాయని, ప్రజల సంక్షేమం కోసం వెట్టిచాకిరీ చేసే వారిని మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. దీక్షకు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గాదె లక్ష్మీనారాయణ, రామాంజనేయులు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో వై.విక్రమ్, నాయకులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్లకు బీఎస్పీ మద్దతు

ఖమ్మంరాపర్తినగర్: మూడు రోజులుగా ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌజ్ ఎదుట దీక్ష చేపట్టిన ఆశా వర్కర్లకు బుధవారం బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఉపేంద్రసాహు మద్దతు పలికారు. కార్యక్రమంలో చెరుకుపల్లి నాగేశ్వరావు, మిరియాల నాగరాజు, బాలరాజు, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ఖమ్మంరూరల్: ఆశా కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బి.కోటేశ్వరి కోరారు. బుధవారం మండలంలోని వరంగల్‌క్రాస్‌రోడ్ నుంచి జలగంనగర్ వరకు ఆశా కార్యకర్తలు నిర్వహించిన ర్యాలీలో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మల్లేశ్వరి, సుభద్ర, సత్యావతి, జ్యోతి, అరుణ, నీలిమ, పద్మ, మమత, సూరమ్మ, శార్వాణి, శ్రీదేవి, ఉమా, ఉష తదితరులు పాల్గొన్నారు.

మోటార్ల చోరీతో రైతుల ఆందోళన

నేలకొండపల్లి: మండలంలోని మోటాపురంలో పొలాల్లో ఉన్న ఐదు మోటార్లు చోరీకి గురయ్యాయి. గ్రామంలో రైతు ఏలూరి శ్రీనివాసరావు, చావా జయలక్ష్మికి చెందిన రెండేసి మోటార్లు, పి.శ్రీనివాసరావుకు చెందిన ఒక మోటార్‌ను మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. పాత కాల్వపై ఏర్పాటుచేసుకున్న మోటార్లు గతంలోనూ చోరీ అయ్యాయని, మళ్లీ వరుసగా దుండగులు ఎత్తుకెళ్తుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంలో పోలీసులు స్పందించాలని కోరుతున్నారు.

లాడ్జీలో నిద్రించిన వ్యక్తి మృతి

ఖమ్మంక్రైం: లాడ్జీలో నిద్రించిన వ్యక్తికి గుండెపోటు రావడంతో ఆస్పత్రికి తీసుకెళ్లేలోగా మృతి చెందాడు. ఖమ్మం వన్‌టౌన్ సీఐ స్వామి కథనం ప్రకారం.. కొణిజర్ల మండలం పెద్దమునగాలకు చెందిన రాళ్లబండి చంద్రకాంత్(40) ఖమ్మంలో ఉంటూ పెయింటర్‌గా పనిచేస్తున్నాడు. అవివాహితుడైన ఆయన మంగళవారం రాత్రి పాత బస్టాండ్ సమీపాన సాయిరాం లాడ్జీలో నిద్రించాడు. అర్ధరాత్రి దాటాక ఛాతిలో నొప్పిగా ఉందని చెప్పగా లాడ్జీ యజమాని సంతోష్, మరో ఇద్దరితో కలిసి ఆటోలో ఆస్పత్రికి తీసుకెళ్లగా తీవ్రమైన గుండెపోటుతో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆయన వద్ద లభించిన ఆధారాల మేరకు హైదరాబాద్‌లో ఉంటున్న తండ్రికి సమాచారం ఇచ్చినట్లు సీఐ తెలిపారు.

సమస్యలపై పోరాడేది ఎర్రజెండా మాత్రమే..

తిరుమలాయపాలెం: నిత్యం ప్రజల పక్షాన నిలబడి పోరాడేది ఎర్రజెండా పార్టీలేనని సీపీఎం మండల కార్యదర్శి శ్రీను అన్నారు. బుధవారం మండలంలోని కాకరవాయి గ్రామంలో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. మండలంలోని ఎనిమిది గ్రామాలకు భక్తరామదాసు ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందడం లేదని, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సమావేశంలో కొత్తపల్లి వెంకన్న, సురేశ్, గుండాల వెంకన్న, మధు, ప్రభాకర్, పరిపూర్ణాచారి తదితరులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్‌కు ఘన నివాళి



ఖమ్మంమామిళ్లగూడెం: నివాళులర్పిస్తున్న నాయకులు

ఖమ్మంమామిళ్లగూడెం: తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్‌బాపూజీ జయంతి సందర్భంగా బుధవారం లకారం ట్యాంక్ బండ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు రామ్మూర్తి, పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు కమర్తపు మురళి, అంబేడ్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ నాయకులు లింగాల రవికుమార్, రమణకుమార్, రాంబాబు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

నేలకొండపల్లిలో..

నేలకొండపల్లి: తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమకారుడు, స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు సుధాకర్, నాగాచారి, సూరిబాబు, సయ్యద్ మోహినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించాలి



బాధితులను పరామర్శిస్తున్న నాయకులు

తిరుమలాయపాలెం: మండలంలోని దమ్మాయిగూడెంలో పిడుగుపాటుకి గురై ఖమ్మం ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న కూలీలకు మెరుగైన వైద్యం కల్పించి, ఆర్థికంగా ఆదుకోవాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు అరుణోదయ నాగన్న ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఖమ్మం ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి మాట్లాడారు. రెక్కాడితే డొక్కాడని కూలీలు పిడుగుపాటుతో అస్వస్థతకు గురయ్యారని, వారిని ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్, ఐ.వెంకన్న, మండల కార్యదర్శి గొర్రెపాటి రమేశ్, గోకినపల్లి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

బోధనలో సాంకేతికతను జోడించాలి



డాక్టర్ సీతారాంను సన్మానిస్తున్న గుండాల కృష్ణ, అధ్యాపకులు

ఖమ్మంసహకారనగర్: అందుబాటులోకొచ్చిన సాంకేతికతను బోధనలో జోడించడం ద్వారా విద్యార్థుల్ని నిపుణులుగా తీర్చిదిద్దవచ్చని ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ముఖ్య అతిథి డాక్టర్ సీతారాం పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎస్‌బీఐటీలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు, అధ్యాపకులకు ఉపయోగపడతాయని తెలిపారు. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ అధ్యాపకులు ఎప్పటికప్పుడు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. అనంతరం సీతారాంను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జి.ధాత్రి, రాజ్‌కుమార్, అమిత్ బిందాజ్, గంధం శ్రీనివాసరావు, శివప్రసాద్, జి.ప్రవీణ్‌కుమార్, జె.రవీంద్రబాబు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ రాకకై..



రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ఈనెల 30న జిల్లా కేంద్రానికి రానున్నారు. ఈ సందర్భంగా వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు పూర్తయిన పనులను ప్రారంభించనున్నారు. ఈ మేరకు నగరంలో ఏర్పాట్లు చేస్తున్నారు. డివైడర్ల నడుమ ఏపుగా పెరిగిన మొక్కలను కత్తిరిస్తుండడమే కాక డివైడర్లు, కూడళ్లకు రంగులు వేస్తున్నారు.

-స్టాఫ్ ఫొటోగ్రాఫర్